**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల  శనివారం 17 ఆగస్టు 2024  పేజీలు : 4 వెల : 2.00


## హిందువులకు రక్షణ కల్పిస్తాం అన్న బంగ్లాదేశ్..



**మన వార్త** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులపై భారత్ సహా అంతర్జాతీయ సమాజం నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఫోన్ చేశారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితిపై పరస్పరం సంభాషించుకున్నారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆ విషయాన్ని మోదీ వెల్లడించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ చీఫ్ అడ్వయిజర్ ప్రొఫెసర్ మమహ్మద్ యూనస్ నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. అక్కడి పరిస్థితిపై ఇద్దరూ మాట్లాడుకున్నాం. ప్రజాస్వామిక, సుస్థిర, శాంతియుత, ప్రగతశీల బంగ్లాదేశ్‌కు భారత్ మద్దతుగా ఉంటుందని పునరుద్ఘాటించాను. బంగ్లాలోని హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు" అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం పడిపోవడానికి దారితీసిన అల్లర్లు, హింసాత్మక ఘటనలు, మైనారిటీ ఆస్తులపై దాడుల నేపథ్యంలో యూనుస్, మోదీ ఫోనులో సంభాషించుకోవడం ఇదే మొదటిసారి. బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వాజయిర్‌గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంంగా 84 ఏళ్ల నోబెల్ గ్రహీత యూనస్‌కు ప్రధాని ఇటీవల అభినందనలు తెలిపారు. మైనరిటీలు, ముఖ్యంగా హిందువులపై దాడుల ఘటనలు పెరగడంపై ఈ సందర్భంగా మోదీ ఆందోళన తెలియజేశారు. గురువారంనాడు భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం చేసిన ప్రసంగంలో కూడా బంగ్లా అంశాన్ని మోదీ ప్రస్తావించారు. బంగ్లాలో మైనారిటీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని, బంగ్లా శ్రేయస్సును నిరంతరం ఆశించే భారత్ అక్కడ పరిస్థితితులు సాధారణ స్థితికి వస్తాయని ఆశిస్తోందని చెప్పారు. బంగ్లాలో మైనారిటీలు, హిందువులు సురక్షితంగా ఉండాలని కోరుకుంటోందని అన్నారు. యూనస్ సైతం ఇటీవల ఢాకాలో హిందూ దేవాలయాన్ని సందర్శించి అక్కడి హిందూ మత పెద్దలను కలుసుకున్నారు. మతమేదైనా మానవులంతా ఒక్కటేనని, హక్కులు అందరికీ సమానమేనని, ప్రజలంతా సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు.

## కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మహిళా కమిషన్ నోటీసులు...




**మన వార్త** మహిళలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న తెలంగాణ మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆగస్టు 24న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. కేటీఆర్ ఏమన్నారంటే.?"బస్సులో అల్లం, ఎల్లిపాయలు ఒలిస్తే తప్పా అని మంత్రి సీతక్క అడుగుతున్నరు. తప్పని మేం ఎక్కడన్నం అక్క. మేం అన్లేదు. కాకపోతే దానికోసమే బస్సు పెట్టిర్రని మాకు తెల్వక మేం ఇన్నిరోజులు మామూలుగా బస్సులు నడిపినం. మాకేమో తెల్వకపాయే. మీరు అప్పుడే చెబితే బాగుండు. బస్సుల సంఖ్య పెంచు. మనిషికో బస్సు పెట్టు. కుటుంబాలకు కుటుంబాలు పోయి అందులో కుట్లు, అల్లికలు చేసుకుంటరు. అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు, ఇంకేమేం చేసుకుంటారో చేసుకోనియండి. మేమెందుకు వద్దంటం' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ క్షమాపణ...కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కావడంతో ట్విట్టర్ వేదికగా సారీ చెప్పారు. "నిన్న పార్టీ సమావేశంలో యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల మా మహిళా సోదరీమణులకు మనస్తాపం కలిగితే, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను.. నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు" అని కేటీఆర్ పోస్ట్ చేశారు.

## ఎల్ఆర్ఎస్ పై రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం...




లేఔట్ రిజిస్ట్రేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2020 ఆగస్ట్ 26 కంటే ముందు రిజిస్టర్ చేసిన లేఔట్లకే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని నియమనిబంధనలు జారీ చేసింది. ఈ మేరకు 2020లో జారీ చేసిన జీవో 131, జీవో 135 ప్రకారం రాష్ట్రంలో అక్రమ లేఔట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నియమ నిబంధనలు రూపొందించింది. 2020 అక్టోబర్ 15వ తేదీలోగా స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. 2020లో నియమ నిబంధనలు విడుదలైనప్పటికీ%ొా% ఈ ఏడాది జనవరిలో దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు దాదాపు 4.28 లక్షలకు పైగా దరఖాస్తులను ప్రాసెస్ చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్కు 60,213 దరఖాస్తులు ఆమోదం పొందగా, రూ. 96.60 కోట్లు వసూలైనట్లు చెప్పారు. 75 శాతం దరఖాస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వలేదన్నారు. అన్ని డాక్యుమెంట్లు ఇవ్వని దరఖాస్తుదారులకు ఇప్పటికే ఈ విషయం తెలియజేశామన్నారు. వాటిని అప్ లోడ్ చేయలేకపోయామని, అందుకే సకాలంలో ప్రాసెస్ కాలేదన్నారు. పూర్తి డాక్యుమెంట్లను సమర్పించేందుకు వారికి గడువు ఇచ్చినట్లు చెప్పారు. సేల్ డీడ్, మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్, లేఔట్ కాపీలను అప్ లోడ్ చేయవచ్చునన్నారు. మొబైల్ నెంబర్, చిరునామా, ఇతర వివరాలతో పాటు ఓటీపీని ఉపయోగించి సవరించుకోవాలని సూచించారు. హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## ఉప్పల్ హైకోర్టుకాలనీలో 1050 గజాల ప్రభుత్వ స్థలం హాం ఫట్



**- జీఓ నం.59 ముసుగులో రూ.8కోట్ల భూమి క్రమబద్ధీకరణ.**

**- మంత్రి పొంగులేటికి ఫిర్యాదు చేసిన పరమేశ్వర్‌రెడ్డి.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 17, (మనవార్త)**

ఉప్పల్‌లోని కల్యాణపురి- హైకోర్టుకాలనీ మధ్యలో వాటర్ ట్యాంకుల దగ్గర ప్రభుత్వ భూమిని కొందరు ప్రజాప్రతినిధులు మింగేశారు. గత ప్రభుత్వంలో అధికార పార్టీకి చెందిన ఓ నేతనే రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని జీఓ నం.59 ముసుగులో 1050 గజాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించుకున్నాడు. జీఓ నం.59 ముసుగులో సుమారు రూ.8కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని మింగేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి తీసుకెళ్లారు. అక్రమంగా జీఓ ముసుగులో రెవెన్యూ అధికారుల అండదండలతో జరిగిన క్రమబద్ధీకరణపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని మంత్రిని కోరారు. అర్హత లేనప్పటికీ జీఓ 59 కింద1050 గజాల స్థలాన్ని క్రమబద్ధీకరించిన ఎమ్మార్వోలపై కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్రమంగా చేసిన క్రమబద్ధీకరణపై సీరియస్‌గా స్పందించారని పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి తగు చర్యలు తీసుకోనున్నట్టుగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారన్నారు.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహించే 4కె రాన్ లో పాల్గోనండి




**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...**

**హన్మకొండ ఆగస్టు16(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్)**వరంగల్ కమిషనరేట్ పోలీసుల అధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న 4కె పరుగులో యువత, విద్యార్థులు ఉత్సహంగా పాల్గోనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఈ పరుగుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరమైన వరంగల్ నగరంలో ప్రారిశ్రామిక అభివృద్ధితో పాటు, వివిధ వ్యాపార కేంద్రాల ఎర్పాటు, వీటితో పాటు అతి త్వరితకాలంలో వరంగల్ ట్రై సిటి ఎడ్యూకేషన్ హబ్‌గా మారడంతో ట్రై సిటి పరిధిలోని పాఠశాలల చదువు మొదలుకొని వైద్య, ఇంజనీరింగ్ లాంటి ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల కొసం యువత వారి సొంత పూర్లను వదిలి వరంగల్‌కు చేరుకుంటున్నారు. కాని చేరిన యువత, విద్యార్థులు కొంత మంది వ్యక్తుల స్వార్థం కారణంగా యువతకు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. దీనితో మత్తు పదార్థాలను నిర్మూలించి మత్తు పదార్థాల రహిత వరంగల్ కమిషనరేట్‌గా గుర్తింపు తీసుకరావడంతో పాటు యువతను మత్తు పదార్థాలకు దూరం చేసి, వారిలో భవిష్యత్తు చిరుగించడం కొసం యువత పాటుపడాలని అయన పేర్కొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం



**మన వార్త** గవర్నర్ కోటాలో శాసన మండలికి ఎంపికైన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లు ఎమ్మెల్సీలుగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో బీఆర్ఎస్ నుంచి గవర్నర్ కోటాలో ఎంపికై..న్యాయ పోరాటం చేస్తున్న దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలకు భారీ షాక్ తగలినట్టయింది. అప్పటి గవర్నర్ తమిళిసై.. ఉన్న సమయంలో దాసోజు, కుర్రాలను బీఆర్ఎస్ అధినేత, అప్పటి సీఎం కేసీఆర్.. వీరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపిక చేశారు. కానీ, అప్పటి గవర్నర్ వీరిని తాత్సారం చేశారు. తర్వాత ఏకంగా వీరి నియామకాన్ని రద్దు చేశారు. దీంతో కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన తెలంగాణ జనసమితి అధినేత, ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎంపిక చేశారు. వీరిని మండలికి పంపించేందుకు రెడీ అయ్యారు. అయితే.. దీనిని దాసోజు, కుర్రాలు హైకోర్టులో సవాల్ చేశారు. తాము ఉండగా వీరి నియామకం చెల్లదని పేర్కొన్నారు. దీంతో హైకోర్టు వీరికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే.. హైకోర్టు మార్చి 7న ఇచ్చిన ఈ తీర్పుపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. దీంతో కొత్త వారిని ఎంపిక చేసుకునేందుకు మార్గం సుగమం అయింది. ఆ వెంటనే.. శుక్రవారం ఉదయం కోదండరామ్, అమీర్ అలీఖాన్ ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వీరిద్దరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ.. తనకు దక్కిన పదవితో ఉద్యమకారులు ఆనందంగా ఉన్నట్టు చెప్పారు. సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, వారి సమస్యల ముందు.. ఇవి తమకు అదనపు బాధ్యతేలనన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించుకుంటామని.

# ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేసిన అలీఖాన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి)**
హైదరాబాద్: తెలంగాణలో కొత్తగా శాసనమండలి సభ్యులుగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో యథాతథ స్థితి స్టేటస్కో కొనసాగించా లని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను సిఫార్సు చేస్తూ అప్పటి ప్రభుత్వం గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపింది. అయితే 2023 సెప్టెంబర్ 19న అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వాటిని తిరస్కరించారు. అప్పటి గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు వేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం తనకున్న విస్తృత అధికారాల పరంగా ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరిస్తున్నట్లు గవర్నర్ చేసిన ప్రకటనను వారు సవాలు చేశారు. దీంతో ప్రొఫెసర్ కోదండ రామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారా నికి బ్రేక్ పడటంతో ఈరోజు ముహూర్తం ఖరారైంది. ఇవాళ ఉదయం 10.30 గంటలకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలుగా అలీఖాన్, కోదండరామ్ ప్రమాణస్వీకారం చేశారు.

# వరలక్ష్మి వ్రతం పూజా సామాగ్రి తో మహిళలు కొట్ల వద్ద బిజీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 ( మనవార్త ప్రతినిధి)**
సుజాతనగర్ మండల కేంద్రంలో మెయిన్ సెంటర్ కిరాణా దుకాణాలు ఫ్యాన్సీ షాప్ లు పూలు పండ్ల దుకాణాల వద్ద మహిళలతో కిక్కిరిసి పోయాయి ఆగస్టు 16 వ తేదీ శుక్రవారం ప్రత్యేకంగా శ్రావణమాసం ఫౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కావడంతో వరలక్ష్మి వ్రతానికి సనాతన ధర్మం లో ఒక ప్రత్యేక స్థానం ఉంది ఈ రోజున వరలక్ష్మి దేవిని భక్తి శ్రద్దలతో పూజిస్తే అమ్మవారి అనుగ్రహంతో సిరి సంపదలు కలుగుతాయని జీవితం లో డబ్బులకు ఏటువంటి లోటు ఉండదని మహిళల విశ్వాసం శుక్రవారం సూర్యోదయానికి ముందు లేచి ఇంటిని శుభ్రం చేసుకొని లక్ష్మీ దేవికి ఆహ్వానం పలుకుతూ ఇంటి ముందు ముగ్గులు అందంగా తీర్చి దిద్ది ఇంటి గుమ్మనికి తోరణాలతో పులమాలలతో అలంకరినీచుకొని కావాలసినన పదార్ధాలు వస్తువులు సమకూర్చుకొని వరలక్ష్మి మహాలక్ష్మి దేవికి షొడోపచారాలతో అష్టోత్తర నామాలు శాస్త్రోక్తంగా జరుపుకొని వ్రత కతను విని ముత్తైదువులకు యాదాశక్తి తాంబూలాలు వాయునాలు ఇచ్చి ఆశీర్వాదం పొడడం వారి వారి కూటుంబాలు బాగుండాలి మహిళలు కోరుకుంటారు సుజాతనగర్ మెయిన్ రోడ్ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడ చూసిన శ్రావణ లక్ష్మి ల తో కలకలలాడింది

# వరలక్ష్మీ వ్రతం కారణంగా ఆకాశాన్ని తాకిన పూల ధరలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16( మన వారితో ప్రతినిధి )**
ప్రజల భక్తిని అవసరాలను క్యాష్ చేసుకుంటున్నా వ్యాపారులు శ్రావణ మాసంలో వరుస శుభకార్యాలు, వరలక్ష్మీ వ్రతం కారణంగా పూల ధరలు మూడింతలు పెరిగాయి. దీనికి వాతావరణ మార్పులతో దిగుబడి తగ్గడమూ ప్రభావం చూపుతోంది. గత నెలలో మల్లెల ధర కేజీ రూ 550లు ఉండగా ఇప్పుడు రూ 1,500 పలుకుతోంది. తెల్ల చామంతి రూ 200 నుంచి రూ 350, పసుపు చామంతి రూ 150 నుంచి రూ 400, కనకాంబరం రూ 100 నుంచి రూ 300, లిల్లీ రూ 150 నుంచి రూ 500, జాజులు రూ 300 నుంచి రూ 1,200కు చేరాయి. దీంతో కొనలేక కొనక తప్ప లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు

# కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం,ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే మహిళల పట్ల కేటీఆర్ అవమానకరంగా మాట్లాడి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన మాటల వైఖరిని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఓదెల దేవరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గం తిరుపతి,తుమ్మేటి రాజిరెడ్డి, ఇసామోద్దీన్, టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అరిఫ్, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూరి సదానందం, ఓదెల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం..



**వేములవాడ, ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం శ్రావణమాస రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఆలయంలో వరలక్ష్మీ వ్రతం మరియు కుంకుమ పూజ ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చారి ఆధ్వర్యంలో మహా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా శ్రావణమాస 2వ వారంలో వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజ కార్యక్రమం అనంతరం లక్ష్మీదేవి అమ్మవారికి మహిళలు భక్తులు బియ్యం సమర్పించారు ఈ కార్యక్రమానికి చందుర్తి మండల చుట్టుపక్కల గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన్ లో 18 న మాలల ఆత్మీయ సమ్మేళనం



**జహీరాబాద్, ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** ఈ నెల 18 న మాలల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించబడునని మాల మహానాడు జహీరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి దీపక్ ఆకాష్ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ పట్టణం ప్రధాన రహదారి ప్రక్కన గల అంబేద్కర్ భవన్ లో ఆదివారం సాయంత్రం 5 గంటలకు మాల, మాల సామాజిక ఉపకులా లా సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 21న భారత్ బందు కు పిలుపునివ్వడంతో, బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవల్సిన జాగ్రత్తల పై చర్చించడం, సూచనలు చేయడం జరుగుతుందని, జహీరాబాద్ నియోజకవర్గ మాల, మాల ఉపకులాల సంఘాల తాజా, మాజీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు, ఎస్సి వర్గీకరణ వ్యతిరేక ఉత్సాహవంతులు అందరు సమావేశంలో పాల్గొనాలని ఆకాష్ కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఆగ్రహానికి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం...



**(గంభీరావుపేట ఆగస్టు 16 మన వార్త ప్రతినిధి)**
నిన్నటి రోజు తెలంగాణ మహిళలపై కేటీఆర్ మాట్లాడిన వాక్యాలను నిరసిస్తూ ఈరోజు గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు యుండి హమీద్ ఆధ్వర్యంలో %మీూా% కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది, ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం జరుగుతుందన్న విషయాన్ని పసిగట్టిన కేటీఆర్ మతిభ్రమించి తాను ఇష్టానుసారంగా సభ్య సమాజం సిగ్గుపడేలా మహిళలపై అవాకు చివాకులు అగౌరవపరిచే విధంగా మాట్లాడిన తీరును తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నాం మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తెలంగాణ రాష్ట్రం నుండి మా ఆడపడుచులే కాదు అన్ని వర్గాల ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉంది అంటూ తీవ్ర స్థాయిలో హమీద్ హెచ్చరించారు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమురిశెట్టి గతిరుపతి మాట్లాడుతూ, కేటి రామారావు మరియు %దీ=ా% సభ్యులు కుటుంబ పాలన చేస్తూ గత పదేళ్లుగా తెలంగాణను అన్ని విధాలుగా దోచుకున్నది అవినీతి దందా లిక్కర్ కేసులో జిల్లాలో శిక్ష అనుభవిస్తున్నారు రేపో మాపో కెసిఆర్ తో పాటు టిఆర్ఎస్ అవినీతిపరులకు అదే పరిస్థితి వస్తుంది జాగ్రత కేటీఆర్ గారు భేషరతుగా ఈ తెలంగాణ మహిళలపై మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలి లేదంటే తీవ్ర పరిణామాలు తెలంగాణ నుండి ఎదుర్కొనక తప్పదు అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు,గంభీరావుపేట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పాప రాజు గౌడ్ మాట్లాడుతూ అమెరికా లొ పెద్ద పెద్ద చదువులు చదివిన నాకు సంస్కారం ఎక్కువగా తెలుసు అని అన్నావు మరి ఇదేనా మీ సంస్కారం మా ఆడపడుచులకు ఇచ్చిన గౌరవం నీ చదువు నేర్పిన సంస్కారం.

# ప్రయాణికుల రద్దీ దృశ్య బస్సుల సంఖ్యను పెంచండి..



**పల్లె వెలుగు బస్సుల సంఖ్యను పెంచండి...**
**మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్...**
**వేములవాడ, ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టడం వల్ల బస్సులలో ప్రయాణికుల రద్దీ పెరగడం వల్ల పురుషులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరియు సామాన్య ప్రజానీకందూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, పురుషులు సంఖ్య పెరగడం వల్ల బస్సులలో నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పరిమితికి మించి ప్రయాణికులను నిబంధనలు ఏవైతే ఉన్నాయో, ఆ నిబంధన బస్సులో కూడా వర్తింపజేయాలని, పరిమితికి మించి ప్రయాణికులను బస్సులో ఎక్కియకుండా చర్యలు తీసుకొని ఈ జిల్లాలో నూతన బస్సుల సంఖ్యను పెంచే విధంగా ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సురక్షితమైన ప్రయాణం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, గ్రామస్తులు అలువల అంజయ్య, బొడ్డు రాజలింగం, దుద్దేల శంకర వ్వ, నరసవ్వ, కుడుకల మల్లయ్య, చంద్రగిరి సంజీవ్, బోటుకు నరసయ్య, బొజ్జ రాయనర్సు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సుందరీకరణ



**వేములవాడ ఆగస్టు 16 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశన్నీ వియవంతం చేయాలని పిలుపునిచ్చారు వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన సమీపంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీకరణ ప్రదేశాన్ని అంబేద్కర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదిగా సుందరీకరణకు భూమి పూజ జరగడం చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేసుకుంటూ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కొరకు డిజైన్ చేసిన ప్లాన్ అంబేద్కర్ విగ్రహానికి మరియు వెనకాల ఉండే గార్డెన్ కు మధ్యలో ప్లేస్ వదిలి పెట్టడం వలన విగ్రహానికి మరియు వెనకాల నిర్మించే గార్డెన్ కు సంబంధం లేకుండా విభజించే విధంగా ఉందని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు, మున్సిపల్ అధికారులు ప్రపంచ మేధావి, పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారి ప్రతిష్టను భంగం కలగకుండా అధికారులు అంబేద్కర్ అభిమాన సంఘాల అభిప్రాయాలను సేకరించి మరో డిజైన్ రూపొందించి అభివృద్ధి చేయవలసిందిగా కోరారు.

# కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మి వ్రతం



**గజ్వేల్ ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య స్వగృహంలో శుక్రవారం శ్రావణమాసం, మూలా నక్షత్రం, పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతం నిర్వహించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ అందరికీ శ్రావణ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు

# వైభవంగా వరలక్ష్మీ వ్రతం....



**శంకరపట్నం,ఆగస్ట్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు వైభవంగా నిర్వహించారు.మహిళలు ఇళ్లలో పవిత్ర కలశాన్ని ప్రతిష్టించి అమ్మవారి మూర్తిని దానిపై ఉంచి పూజలు చేశారు. సౌభాగ్యం,సంపదలు,కుటుంబ శ్రేయస్సు కోసం లక్ష్మీదేవిని ఘనంగా ఆరాధించారు.ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి,మహేశ్వరి,పల్లె స్వరూప,కనుకమ్మ,రాజమ్మ, ఉమా,సప్న,లక్ష్మి,అనిత, మమత,వనిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళలను కించపరిచినట్లు మాట్లాడిన కల్వకుంట్ల తారక రామారావు



**-రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలి....**

**సైదాపూర్ ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పైన అసభ్యంగా మాట్లాడినందుకు, నిరసనగా శుక్రవారం రోజు సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్ మాట్లాడుతూ, కేటీఆర్ ఖబర్దార్ నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక పిచ్చి పట్టి ఇలా మాట్లాడుతున్నావని , నువ్వు మహిళలను కించపరిచినట్టు మాట్లాడినందుకు తెలంగాణ మహిళలందరికీ క్షమాపణలు చెప్పాలని లేదంటే నిన్ను రోడ్లమీద తిరగనియ్యమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ఇచ్చిందని. మీ బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలు స్కాములు స్కీములు తప్ప ఏమి చేయలేదని ఆయన దుయ్యబట్టారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విద్వాన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి కి మండల భాజాపా ఆధ్వర్యంలో ఘణనివాలీ ....



**సైదాపూర్ ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి. 6 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజు సైదాపూర్ మండల బాజాపా ఆధ్వర్యంలో వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాజాపా ఓబిసి మండల అధ్యక్షుడు నెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వాజపేయి దేశాని చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు . వాజపేయి 2 సార్లు ప్రధానిగా ఉన్న సమయంలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, జాతీయ రహదారులు మోక్షం కలిపించారని ,గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని వారు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో కొలిపాక తిరుపతి, సతీష్ , సాగర్ , చారి భాజాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటం దహనం



**గజ్వేల్ ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ చిత్ర పటం దహనం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి భాస్కర్,సర్దార్ ఖాన్,నక్క రాములు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం బి ఆర్ ఎస్ వారికి నచ్చడం లేదని ఉచిత బస్ ప్రయాణం మీద మాజీమంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటాన్ని దహనం చేయడం జరిగిందని వెంటనే మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , గంగిశెట్టి రాజు, సుభాష్ చంద్రబోస్, బుక్క శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, నక్క రేగొండ, గాడి పల్లి శ్రీనివాస్, చిటుకుల శివారెడ్డి, సొక్కం సురేష్, అజ్గర్, దయ్యాల యాదగిరి, గాడిపల్లి బలరాం, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి



**-మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూల**

**- కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం**


**హసన్ పర్తి ఆగస్టు 16(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల పట్ల చేసిన అనుచిత వాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని హసన్ పర్తి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరుక పూల అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు శుక్రవారం హసన్ పర్తి మండల కేంద్రంలో హన్మకొండ -కరీంనగర్ రహదారిపై మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో రాస్తారోకో చేసి ధర్నా చేశారు. ఈ సందర్బంగా మహిళలు ఎమ్మెల్యే కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.రాజకీయ నాయకులకే తలవంపు తెచ్చే విదంగా మహిళలని అవమానించిన కేటీఅర్ రాజకీయాలకు పనికి రారని, ఇలాంటి వాఖ్యలు చేసే నాయకులను ప్రజలు తరిమి కొట్టాలని మహిళలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జోరుక పూల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెలపల్లి తిరుపతి,66 డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్,పుల్ల రవీందర్,సాయిని రామరాజు,మేకల ఆనంద్,హసన్ పర్తి మండల కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి,పోతరాజు ప్రభాకర్,నరసింహా రాములు,వీసం సురేందర్ రెడ్డి,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిగుల్ల సురేష్,కాంగ్రెస్ మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చవాకులు పేల్చడం మానుకోవాలని వెలిచాల రాజేందర్ రావు ఫైర్...



**కరీంనగర్ ఆగస్టు 16 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** కేంద్ర మంత్రి బండి సంజయ్ అసలు విదేశాంగ విధానం అంటే ఏంటో తెలుసుకొని మాట్లాడాలని, సంచలనాల కోసం అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు హెచ్చరించారు. బండి సంజయ్ రాహుల్ గాంధీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం వెలిచాల రాజేందర్ రావ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. చైనా విధానం, విదేశాంగ విధానం పై నీకు ఏమైనా పరిజ్ఞానం ఉందా..? రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అసలు గాంధీ కుటుంబం గురించి నీకేం తెలుసు అని బండి సంజయ్ కుమార్ ను ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చైనా మద్దతుగా వ్యవహరిస్తున్నారని పేర్కొనడం బండి సంజయ్ అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనం అని మండిపడ్డారు. 1962లో చైనాకు ఇండియాకు యుద్ధం ఎందుకు జరిగిందో తెలుసా..? అప్పటి ప్రధానిగా వ్యవహరించిన జవహర్లాల్ నెహ్రూ చైనాను ఎలా తిప్పి కొట్టారో తెలుసా. కనీస పరిజ్ఞానం లేకుండా చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడితే జనంలో నవ్వుల పాలు కావడం ఖాయమని హితవు పలికారు.దేశం కోసం ఇందిరాగాంధీ తన బాడీగార్డ్ల చేతిలో హత్యకు గురయ్యారని, అలాగే రాజీవ్ గాంధీ ఎల్ టి టి ఈ మిలిటెంట్ల చేతిలో చనిపోయారని గుర్తు చేశారు. దేశం కోసం తమ ప్రాణాలనే బలిదానం చేసిన గాంధీ కుటుంబం పై అవాకులు, చవాకులు పేల్చడం మానుకోవాలని హెచ్చరించారు. వాస్తవానికి లడ్డక్ లోని కొన్ని ప్రాంతాలను చైనా ఆక్రమించిందని పార్లమెంట్లో రాహుల్ గాంధీ ప్రకటన చేశారని, మీడియా కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించిందని ఆరోపించారు. ఆక్రమణపై చర్చిద్దామని రాహుల్ గాంధీ పట్టుబడితే మోడీ పారిపోయారని విమర్శించారు. ఒక్క అంగుళం కూడా ఆక్రమణకు గురి కాలేదని మోదీ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు.

# పట్టణ ముస్లిం కమిటీకి ఘనంగా సన్మానం....



**వేములవాడ, ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ ని శాత్రాజు పల్లి మజీద్ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలుపొందిన మొహమ్మద్ అక్రమ్, ప్రధాన కార్యదర్శి షాహిద్ పాష లను అలాగే కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముషాహిద్ లను శుక్రవారం నమాజ్ అనంతరం వీరిని మసీద్ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన ముస్లిం కమిటీ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ చేసినందుకు సంబరాలు జరుపుకున్న నాయకులు...



**సైదాపూర్ ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్)** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రైతులకు రుణమాఫీ దశల వారిగా అమలు చేస్తూ వస్తుంది. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షలు ఉన్న రైతులకు రుణమాఫీ చేసినందుకు సైదాపూర్ మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ జేండాలు పట్టుకుని ర్యాలీ నిర్వహించి అనంతరం బాణాసంచా కాల్చి, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ నినాదాలు చేశారు . ఇంకా ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, కూతురు విద్వాన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## వైద్య విద్యార్థినినీ రేప్ చేసి,హత్య చేసిన వారిని బహిరంగ ఉరి తీయాలని

### కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాదిగ జే.ఏ.సి.....




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16 (మన వార్త ప్రతినిధి)** కలకత్తాలోని ఓ వైద్య కళాశాలలో పి.జీ.వైద్య విద్య చదువుతూ నైట్ డ్యూటీ చేస్తున్న విద్యార్థిని పై దుండగులు అత్యంత హేయంగా రేప్ చేసి,హత్య చేసిన వాటిని బహిరంగంగా ఉరి తీయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు.జోగారావు.ఎన్ని చట్టాలు వచ్చినా? ఎన్ని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,అవగాహన కల్పించినా? ఇంకా మహిళలపై జరుగుతున్న ఈ అహంకృత,వికృత చేష్టలు నవ్య సమాజం సిగ్గు పడే పరిస్థితులు వచ్చాయని అన్నారు.దేవుడుగా కొలిచే డాక్టర్ల కు రక్షణ లేకుండా,ఈ పరిస్తితి ఉంటే, సామాన్య మహిళాలకు రక్షణ ఎలా ఉంటుందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు. దోషులను వెంటనే ఉరి శిక్ష విధించాలని కేంద్రాన్ని డిమాండ్ చేసినారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య...



**శంకరపట్నం,ఆగస్ట్ 16(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండల పరిధిలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. సైదాపూర్ మండలం సోమారం గ్రామానికి చెందిన సుంకరి సారయ్య(55) అనే వ్యక్తికి 255 సర్వే నెంబర్ లో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.ఈ నేపథ్యంలో అవసరాల రీత్యా అదే గ్రామానికి చెందిన పెరుమండ్ల రాజబాబుకు ఒక ఎకరం విక్రయించాడు.వీళ్ళు రాసుకున్న భూమి విక్రయ పేపర్లో ఒక ఎకరం అక్షరాలను ఫోర్జరీ చేసి సంఖ్యను మూడు ఎకరాలకు మార్చుకున్నాడు. అదే సాధబైనమా పేపర్ తో వీళ్ళకు ఉన్న రెండు ఎకరాల భూమి కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఈ క్రమంలో ఇదే భూమి విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా బాధిత కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారుల చుట్టూ పోలీస్ స్టేషన్ చుట్టూ ఏండ్ల తరబడి తిరుగుతున్నారు. సుంకరి సారయ్యకు ఎక్కడ న్యాయం జరగకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది శంకరపట్నం మండల పరిధిలోని మంగళమెట్టు వద్ద గురువారం పురుగుల మందు తాగాడు.స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో 108 లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇతని చావుకు కారణమైన వ్యక్తిపై చట్టరీత్య చర్యలు తీసుకొని మాకు ఉండబడే భూమిని రిజిస్ట్రేషన్ చేసి న్యాయం చేయాలని బాధితుని కుటుంబ సభ్యులు శుక్రవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# తీవ్ర విషాద ఘటన మరణంలోనూ భర్తకు తోడుగా వెళ్లిన భార్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి )** తీవ్ర విషాద ఘటన మరణంలోనూ భర్తకు తోడుగా వెళ్లిన భార్యభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు నిమిషాల వ్యవధిలో మృతి చెందటం ఆ కుటుంబాన్ని కలచి వేసింది. మణుగూరులో నివాస ముండే కొమ్ము సోమయ్య తన వ్యవసాయ పొలంలో పనులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో పొలం లోనే కుప్పకూలి పోయి ప్రాణాలు విడిచాడు. మధ్యాహ్నం దాటిన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య కొమ్ము శంకరమ్మ, అతని కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఇంటికి సోమయ్య మృతదేహం చేరుకోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది.భర్త సోమయ్య మృతి చెందడంతో తట్టుకోలేని శంకరమ్మ నిమిషాల వ్యవధిలోనే గుండెపోటుకు గురై కుప్పకూలిపోయింది. వెంటనే బంధవులు ఆమెను హాస్పిటల్‌కు తరలించినా, అప్పటికే ఆమె మృతి చెందిందని డాక్టర్ తెలిపారు. దుఃఖంలో ఉన్న ఆ కుటుం బం మరింత కుంగిపోయిం ది. వీరికి ముగ్గురు కుమా రులు అంతా వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. మణుగూరులో నివాసం ఉంటూ వ్యవసాయ పనులు చూసుకునే దంపతులు ఇద్దరు ఇలా గంట వ్యవధిలోనే చనిపోవడంతో అందరిని కలచివేసింది.ఒకరి తరువాత ఒకరు వృద్ధ దంపతులు మృతిచెందడంతో ఆ కుటుంబం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఎంతో అన్యోన్యంగా ఉండే సోమయ్య శంకరమ్మ దంపతుల మృతితో వారు నివాసముండే, బాలాజీ నగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి, వృద్ధ దంపతుల మృత దేహాలను చూసి బంధువులు, స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు

## హసన్ పర్తి సీఐ చేరాలుకు శుభాకాంక్షల వెల్లువ




**హసన్ పర్తి ఆగస్టు 16(మనవార్త ప్రతినిధికోడెపాక(శ్రీకాంత్ ):** హసన్ పర్తి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చేరాలును కలిసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు వీసం సురేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి పాడి మల్లారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు టిఆర్ కె రెడ్డి,వీసం రవీందర్ రెడ్డి,పెసరు శ్రీనివాస్ రెడ్డి,పెద్ది మల్లారెడ్డి,కంచరకుంట్ల రాజిరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ నేదునూరి కుమారస్వామి,కాంగ్రెస్ నాయకులు కనపర్తి రాజు,బోడ కిషోర్,బండారి సుమన్, బోడ సాంబయ్య,తదితరులు సీఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

## శంకరపట్నంలో భారీ వర్షం...




**శంకరపట్నం,ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. గత వారం రోజులుగా వర్షాలు లేక తీవ్ర ఎండలు ఉక్క పోతతో జనాలు అల్లాడిపోతున్న తరుణంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. జాతీయ రహదారిపై చెట్టుకొమ్మలు విరిగి పడడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

## ఉత్సవ కమిటీకి రాష్ట్ర కన్వీనర్లు గా కరీంనగర్ జిల్లా వాసులు ఎన్నిక ..




**కరీంనగర్, ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి):** ఈనెల 18వ తేదీన స్వాతంత్ర సమరయోధుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసింది. దానికి కరీంనగర్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గా నాగుల కనకయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా కోడూరి పరుశురాం గౌడ్ ను రాష్ట్ర కన్వీనర్లు ప్రభుత్వం నియమించింది. వారి నియామకానికి సహకరించిన గౌరవనీయులు బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు మరియు కుల సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 18వ తేదీన జరిగే సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాన్ని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని, ప్రతి గీత కార్మికుడు సర్వాయి పాపన్న ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలిపారు.

## తహసీల్దార్ ఆఫీస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ



**హసన్ పర్తి ఆగస్టు 16(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హన్మకొండ వెంకటేష్ ఆర్డిఓ శుక్రవారం హసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కల్గకుండా అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో నాయబ్ తహసీల్దార్ రహీమ్, ఆర్ ఐ ఫజిల్ అన్ని వివరాలు ఆర్డిఓ వెంకటేష్ కు అందించారు.

## నేడు ప్రైవేట్ ఆస్పత్రులు బంద్..



**జమ్మికుంట, ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి):** ఒక్కరోజు ప్రైవేట్ హాస్పిటల్ లో బందు పాటిస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షులు డాక్టర్ అంకం సుధాకర్ తెలిపారు. కలకత్తా లో వైద్య విద్యార్థినిపై జరిగిన దాడికి నిరసనగా నేషనల్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు17 ఆగస్టు శనివారం ఉదయం 6 గంటల నుండి ఆగస్టు 18 ఆదివారం ఉదయం 6 గంటల వరకు అత్యవసర సేవలు మినహా వైద్య సేవలు నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. వైద్యులపై జరుగుతున్న దాడులకు కఠిన చర్యలు తీసుకుకోవాలని,డాక్టర్ల రక్షణకు ఒక చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలి ..



**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు.**

**ఇల్లందకుంట,ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి):** టీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టి ఆర్ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు పౌరుషానికి నిదర్శనమైనటువంటి మాతృమూర్తులను ఆదర్శమూర్తులను పట్టుకొని బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్సులు చేసుకోండి అని ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం లో భాగంగా ఫ్రీ బస్సులలో బ్రేక్ డాన్సులు రికార్డ్ డాన్స్ చేసుకోండి అని అనడం సభ్య సమాజం తలదించుకునే లాగా కేటీఆర్ మాట్లాడారని ఆరోపించారు. తెలంగాణలోని ఆడపడుచులు అందరూ దీనికి నిరసనగా టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను నాయకులను కేటీఆర్ ను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. విదేశాలకు వెళ్లి బ్రేక్ డాన్స్ లు రికార్డింగ్స్ చేసిన ఘనత కేటీఆర్ ది. కేటీఆర్ ట్విట్టర్ పిట్ట ట్విట్టర్లో క్షమాపణలు చెప్పడం కాదుబహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలా చెప్పకుంటే తెలంగాణ మహిళల చేతుల్లో కేటీఆర్ కు మరియు టిఆర్ఎస్ పార్టీ కీ తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అలాగే ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని గతంలో హరీష్ రావు సవాల్ చేసిన నేపథ్యంలో దమ్ముంటే వెంటనే రాజీనామా చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తూ అని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట చెప్పినట్టుగా మాట తప్పకుండా హామీ నెరవేర్చడం జరిగింది. 2004 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ అలాగే 2009లో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ 2024లో తెలంగాణలో 2 లక్షల రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో రుణమాఫీ చేసినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటిస్తే చేసి తీరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గొడిశాల పరమేష్, భోగం సాయి ,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సలలో ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యతగా వ్యవహరించాలి హనుమకొండ జిల్లా కలెక్టర్



**హన్మకొండ ఆగస్టు 16(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి ఆదేశానుసారం సీజనల్ వ్యాధులపై జరిగిన జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వరాలతో వచ్చిన వారికి రాపిడ్ కిట్ ద్వారా డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లయితే దానిని నిర్ధారణ చేసుకోవడానికి ఎంజీఎం లేదా టి- డయాగ్నస్టిక్ హబ్ లలో ఎలీషా పరీక్షకు పంపించాలని అన్నారు. ఒకవేళ ప్రైవేట్ ఆస్పత్రులలో ఎలీషా పరీక్ష అందుబాటులో ఉన్నట్లయితే అక్కడే పరీక్షించి వివరాలను తెలియజేయాలన్నారు. పేషెంట్స్ డెంగ్యూ పాజిటివ్ అనగానే భయానికి లోను అవకుండా వారికి తగిన ధైర్యాన్ని కల్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షల చార్జీలు, బెడ్ చార్జీలు, మందుల ఖరీదు ఎంత అవుతుందనేది ఆసుపత్రులలో చేరే ముందే పేషెంట్స్ కు తెలియజేయాలని, అలాగే చట్ట ప్రకారం అన్ని చార్జీలు వివరాలను అందరికీ కనిపించే విదంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జాయింట్ కలెక్టర్, వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారా బాధ్యత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తీసుకోవాలి..



**-రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్.**

**జమ్మికుంట, ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి):** గీత కార్మికుల సమస్యల పరిష్కార బాధ్యత పొన్నం ప్రభాకర్ గౌడ్ తీసుకోవాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ముందస్తు జయంతి వేడుకలను రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని ప్రధాని కూడలి వద్ద గ్రామంలోని గీత కార్మికులు గౌడ కులస్తులు వివిధ కుల సంఘ నాయకులతో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడ్డ ఈ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల గౌడ కులస్తుల సమస్యల పైన నిర్లక్ష్యం వహించకుండా పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై నుండి పడి మృతి చెందిన గీత కార్మికులకు నేటి వరకు కూడా ఎక్స్గ్రేషియా అందలేదని 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పింఛన్లు రావడం లేదని గత ప్రభుత్వం లాగా నిర్లక్ష్యం చేయకుండా లబ్ధిదారులకు బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా పింఛన్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో గీత వృత్తిపై ఆధారపడుతున్న ప్రతి ఒక్క గీత కార్మికునికి కాటమయ్య రక్షణ కవచం మోకులను అందించాలని పేర్కొన్నారు గత ప్రభుత్వంలో ఇస్తానన్న మోపేడ్ వాహనాలు నిరుపేద గీత కార్మిక కుటుంబాలకు నిరుద్యోగ యువకులకు రుణాలు అందిస్తానని మోసం చేసిందని ఈ యొక్క కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అయినా ప్రత్యేక దృష్టి సారించి పై సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్.ఎం.పి వైద్యం వికటించి మహిళా మృతి



**శంకరపట్నం,ఆగస్టు 16 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన మహిళ ఆర్.ఎం.పి వైద్యుడి వైద్యం వికటించి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తాడికల్ గ్రామానికి చెందిన సాయిల్ల స్వప్న(32) అనే మహిళకు జ్వరం రాగా రక్త,మూత్ర పరీక్షలను చేయించి వరుసగా మూడు రోజులు ఆర్ఎంపి వైద్యుడు సైలన్స్ పెట్టి ఇంజక్షన్స్ వేశాడని దీంతో చలికి గజగజ వణికి పోవడంతో మరో రెండు రోజులు ఇంజక్షన్లు నడుముకు వేశారన్నారు. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లేసరికి పరిస్థితిని పసికట్టిన ఆర్.ఎం.పి వైద్యుడు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించాలని చెప్పడంతో కుటుంబ సభ్యులు హుటాహుడిన కరీంనగర్లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి చేయి దాటిపోయిందని గ్రహించిన ప్రైవేటు ఆస్పత్రి వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలపడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా 10 నిమిషాల వ్యవధిలోనే మరణించినట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. తన కూతురు మరణానికి ఆర్ఎంపి అందించిన వైద్యమే కారణమని పేర్కొంటూ మృతురాలి తండ్రి కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. ప్రాణం ఖరీదు కింద ఆర్ఎంపి వైద్యుడు బాధిత కుటుంబ సభ్యులకు రెండు లక్షల 70 వేల రూపాయలు ముట్ట చెప్పినట్లు తెలిసింది.

## ఘన చరిత్ర కలిగిన కల్వల ప్రాజెక్టు నేడు అధ్వాన పరిస్థితి వచ్చింది




**-శాశ్వత,యుద్ధ ప్రాతిపదికన కల్వల ప్రాజెక్ట్ మరమ్మత్తు వెంటనే ప్రారంభించాలి...**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు: గంగాడి కృష్ణారెడ్డి...**

**శంకరపట్నం,ఆగస్టు 16(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టుకు ఎంతో ఘన చరిత్ర ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కల్వల ప్రాజెక్టుకు గండి పడిన ప్రదేశాన్ని స్థానిక శంకరపట్నం మండల బిజెపి శ్రేణులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సాగునీరు కోసం ఎంతో ఉపయోగకరమైన కల్వల ప్రాజెక్టు విషయంల గత బిఆర్ఎస్ ప్రభుత్వం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. శంకరపట్నం,వీణవంక మండలాలకు సాగునీరు అందించడమే కాకుండా సైదాపూర్,హుస్నాబాద్, శంకరపట్నం మండలాల నుండి 422 కిలోమీటర్ల మేర క్యాచ్ మెంట్ ఏరియాను ఈ ప్రాజెక్టు కలిగి ఉందన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాజెక్టు పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. మొత్తం ప్రాజెక్టు పూడికతో నిండిపోయిందని, ఇటీవల కురిసిన వర్షాలకు దండి పడిందని,ఫలితంగా వందల ఎకరాలు ముంపునకు గురికాడంతో రైతులు,తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రతి ఏటా ఇదే తంతు జరుగుతున్న ప్రాజెక్టు మరమ్మతు అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రధానంగా రైతులకు, మత్స్యకారులకు ఉపయోగకరమైన ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా కల్వల ప్రాజెక్టు విషయంలో తగిన చర్యలు తీసుకుని, ప్రాజెక్టుకు శాశ్వత,యుద్ధ ప్రాతిపదికన వెంటనే మరమ్మతులు పనులు చేపట్టి, ప్రాజెక్టును అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,బిజేపి జిల్లా అధికార ప్రతినిధిలు అలివెలు సమ్మిరెడ్డి,జెల్ల సుధాకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డీ,బిజేపి మండల అధ్యక్షులు ఏనుగుల అనీల్,వీణవంక మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి,తిరుపతి రెడ్డి,మల్లేష్ జంగా జయపాల్,బిజేపి మండల ప్రధాన కార్యదర్శిలు దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్,జనపాట్ల రాజిరెడ్డి, సతీష్,కొయ్యడ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం .....



**జమ్మికుంట,ఆగస్టు 16( మన వార్త ప్రతినిధి):** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ మహిళలు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పిలుపుమేరకు హుజురాబాద్ లో మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మహిళలు. తెలంగాణ ఆడబిడ్డలను కించపరుస్తూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. హుజురాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న గౌరవాన్ని చూసి ఓర్వలేని కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వలేదని, వెంటనే కేటీఆర్ మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి మహిళలను అగౌరవ పరిచేలా మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, హుజూరాబాద్ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, కొలిపాక శంకర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు యండి అఫ్సం తదితరులు పాల్గొన్నారు.